# 302 (Old Syllabus)

**II**

**Total No. of Questions – 16**
**Total No. of Printed Pages - 4**

**Regd. No.** | | | | | | | | | | |

## Part - II
## TELUGU, Paper – I
### (Second Language)

**Time : 3 Hours]** **[Max. Marks : 100**

గమనిక : ప్రశ్నపత్రము ప్రకారము సమాధానములను వరుస క్రమంలో వ్రాయండి.

I. ఈ క్రింది పద్యములలో ఒక దానిని పాదభంగము లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం వ్రాయండి. 1 × 6 = 6

(1) సాలప్రాంశు - - - - - - - - ప్రభూతాశ్చర్యులైరచ్యుటన్.

(2) ఒకచో నేలను - - - - - - - సుఖంబున్ మదిన్.

II. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. 1 × 6 = 6

(1) ప్రహ్లాదుని తన మార్గానికి త్రిప్పుకొనటానికి హిరణ్యకశిపుడు చేసిన ప్రయత్నాలను తెలపండి.

(2) జీవితంపై ఆశావహ దృక్పథాన్ని పెంచుకోవాల్సిందిగా కవి ఏ విధంగా సూచించాడో వివరించండి.

III. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం వ్రాయండి. 1 × 6 = 6

(1) హిరణ్యకుడు చిత్రగ్రీవుని విడిపించిన వృత్తాంతమును వివరించండి.

(2) కొన్ని ప్రసిద్ధ జన నిరుక్తులను ఉదాహరణలతో తెలియజేయండి.

IV. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి 15 పంక్తులలో సమాధానం వ్రాయండి. 2 × 4 = 8

(1) 'శబ్ద సందేశం కథలో నాగమణి కుటుంబాన్ని విడిచి, జెడ్డా వెళ్ళడానికి గల ఆర్థిక పరిస్థితులను వివరించండి.

(2) ఆవును అమ్ముడానికి నాగమ్మ చెందిన ఆవేదనను వివరించండి.

(3) "నిజమైన మనుషులు" కథలో మీరా సాహెబు వ్యక్తిత్వాన్ని వివరించండి.

(4) చదువుకునే సమయంలో ఆనందం, విశ్వనాథం మధ్య వున్న స్నేహాన్ని చిత్రించండి.

V. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వాఖ్యలు రాయండి. $2 \times 3 = 6$

(1) సుతుపై సంప్రీత చేతస్కుడై.

(2) విద్య నెఱుంగని వాడు మర్త్యుడే.

(3) కొయ్యబొమ్మలె మెచ్చు కళ్ళకు కోమలుల సారెక్కునా.

(4) అడుగు మోపి విందు గుడిచి పొమ్ము.

VI. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. $2 \times 3 = 6$

(1) నవవిధ భక్తి మార్గములు తెల్పండి.

(2) కుజన సజ్జనులతో స్నేహం ఎలా వుంటుంది ?

(3) తోక చుక్కను గురజాడ భావించిన విధం తెల్పండి.

(4) సంక్రాంతి పండుగ నాడు వేసే భోగిమంట ఆంతర్యం తెలియజేయండి.

VII. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. $2 \times 3 = 6$

(1) తాతగారు శిష్యులకు ప్రసాదంగా ఏ వంటకాలు చేయించే వారు ?

(2) పండితారాధ్య చరిత్రను సమీక్షించండి.

(3) శారద లేఖలలో ఏయే అంశాలు వివరించారు ?

(4) మాతృ భాషలో విద్యాబోధన వలన కలిగే ఫలితాలను తెలపండి.

VIII. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి.

(పాఠ్యాంశ కవులు/రచయితలు) $2 \times 3 = 6$

(1) నన్నయ కవితా గుణాలు, రచనలు తెల్పండి.

(2) జాషువా రచనలు తెల్పండి.

(3) పరవస్తు చిన్నయసూరి రచనలను పేర్కొనండి.

(4) అందె వెంకటరాజం గారి రచనలు, పురస్కారాలు తెల్పండి.

IX. ఈ క్రింది లేఖలలో ఒక దానిని గూర్చి వ్రాయండి. **1 × 5 = 5**

(1) మీ కళాశాలలో మీ ఇంటర్మీడియట్ చదువు గురించి మిత్రునికి లేఖ వ్రాయండి.

(2) విద్యుత్ కోత నివారణ గురించి సంబంధిత అధికారికి లేఖ వ్రాయండి.

X. ఈ క్రింది పదములలో నాల్గింటిని విడదీసి, సంధి పేరు, సూత్రము వ్రాయండి. **4 × 3 = 12**

(1) తిమిరౌఘ (2) మధుపంబు వోవునే (3) యోగ్యాంబర శ్రేణి

(4) ఎనుబది యేండ్లు (5) ఎట్టిన (6) అణువణువు

(7) మెచ్చుకుంటి (8) శీతాద్రి

XI. ఈ క్రింది పదములలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు వ్రాసి, సమాసాల పేర్లు తెలపండి. **4 × 2 = 8**

(1) భీష్మద్రోణ విదురులు (2) అచ్యుతుడు (3) విశిష్టదైవతము

(4) మంచి చెడ్డలు (5) రోగ బీజములు (6) సరికొత్త ఊపిరి

(7) కోటి విద్యలు (8) విష్ణు సేవామృతము

XII. ఈ క్రింది అంశాలలో ఒక దానిని గూర్చి సాధారణ వ్యాసం వ్రాయండి. **1 × 5 = 5**

(1) మాతృభాష – తెలుగు (2) దేశభక్తి (3) నైతిక విలువలు

XIII. ఈ క్రింది ఆంగ్ల వాక్యాలను తెలుగు లోనికి అనువదించండి. **5 × 1 = 5**

(1) Some students came late to the class.
(2) These mangoes are very sweet.
(3) Mahatma Gandhi was born at Porbandar.
(4) Take care of your health.
(5) The volunteers decorated the flowers beautifully.

XIV. ఈ క్రింది గద్యాన్ని చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. **5 × 1 = 5**

ఓన గుంటల ఆటను ఓమన గుంటలు, వామన గుంటలు అని కూడా అంటారు. ప్రాచీన కావ్యాలలో కూడా ఈ ఆటను గూర్చి ప్రస్తావనలు కనిపిస్తాయి. దక్షిణ భారత దేశమంతా ఈ ఆట వాడుకలో ఉంది. ఓన గుంటల ఆటను ఇద్దరు గాని, ముగ్గురు గాని ఆడవచ్చు. ఓన గుంటలు పీటను చెక్కతో చేస్తారు. ఇది పొడవుగా వుండి రెండుగా విభజింపబడి, తెరవడానికి, మూయడానికి వీలుగా వుంటుంది. రెండు వైపులా ఏడు చొప్పున 14 గుంటలుంటాయి. ఈ ఆటలో చింత గింజలను గాని, కుంకుడు గింజలను గాని ఉపయోగిస్తారు. పీటలో వున్న చిన్న చిన్న గుంటలను ఇళ్ళు అని వ్యవహరిస్తారు.

ప్రశ్నలు :

(1) ప్రాచీన కావ్యాలలో ఏ ఆటను గూర్చి ప్రస్తావించారు ?

(2) ఓన గుంటల ఆటను ఎందుకు ఆడవచ్చు ?

(3) ఓన గుంటల పీటను దేనితో తయారు చేస్తారు ?

(4) ఓన గుంటల పీటలో ఎన్ని గుంటలుంటాయి ?

(5) ఓన గుంటలు ఆటను ఏ గింజలతో ఆడతారు ?

XV. ఈ క్రింది వానిలో ఐదింటికి ఏక పద లేదా ఏక వాక్య సమాధానాలు వ్రాయండి. 5 x 1 = 5

(1) నన్నయ ఎవరి ఆస్థాన కవి ?

(2) శుక్రాచార్యుని కుమారుల పేర్లు రాయండి.

(3) అమృతం పొందినది ఎవరు ?

(4) ముత్యాలసరాలలోని ఛందస్సు ఏమిటి ?

(5) జాషువకు ఆంధ్ర విశ్వవిద్యాలయం యిచ్చిన గౌరవ బిరుదు పేరు ఏమిటి ?

(6) కొమ్మలకు అండాగ ఉండేది ఎవరు ?

(7) జాషువ కావ్యాలు ఏ భాషలోకి అనువాదాలయినాయి ?

(8) గురజాడకు శాశ్వత కీర్తి తెచ్చిన నాటకం.

XVI. ఈ క్రింది వాటిలో ఐదింటికి ఏక పద/ఏక వాక్య సమాధానాలు వ్రాయండి. 5 x 1 = 5

(1) అన్ని యిడుములకు కారణమేమిటి ?

(2) దుర్గాబాయి తల్లిదండ్రులెవరు ?

(3) తంజావూరులోని గ్రంథాలయం పేరేమిటి ?

(4) తెలుగులో తొలి విజ్ఞాన సర్వస్వంగా ఏ గ్రంథాను పరిగణిస్తారు ?

(5) 'అరవలు' అని ఎవరిని అంటారు ?

(6) తెలుగు భాష ఏ భాషా కుటుంబానికి చెందినది ?

(7) బసవ పురాణంలో ఎంత మంది భక్తుల కథలు వున్నాయి ?

(8) అధికార భాషా సంఘం ఎప్పుడు ఏర్పడింది ?

---